


నవతెలంగాణ

కరీంనగర్

సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

సర్వశక్తులూ ఒడ్డుతూ...



9రోజులే ప్రచార గడువుతో తాయిలాలకు రంగం సిద్ధం?

- ప్రచారంలో దూసుకుపోతున్న ప్రధాపార్టీల అభ్యర్థులు
- స్థానిక సంస్థల నేతల వలసలతో 'గులాబీ' పార్టీలో టెన్షన్
- బూత్‌కమిటీలు, మహిళాగ్రూపులకు ప్యాకేజీల ప్రకటనలు
- ఉద్యోగ, కార్మిక యూనియన్లు, కులసంఘాలపై దృష్టి
- పార్టీ ఫండ్ అందక కొన్నిచోట్ల విపక్ష అభ్యర్థుల అవస్థలు
- ప్రచారపథంలో గడపగడపకూ తిరుగుతున్న బంధు'ఘనం'..

ప్రచారానికి మరో 9తొమ్మిది రోజులే గడువు.. తరువాత రెండు రోజులకు పోలింగ్ తేదీ... ప్రధాన పార్టీల అభ్యర్థులు సర్వశక్తులూఒడ్డేలా చేస్తున్నాయి. ప్రచారంలో తెల్లవారకముందే బయల్దేరి ఏ రాత్రో ఇంటికి చేరుతున్నారు. ఈ క్రమంలో మొన్నటివరకూ వెన్నంటి ఉన్న కార్యకర్తలు, 'స్థానిక' సంస్థల నేతలు చేజారుతున్నారు. జోరుగా అధికారపక్షం నుంచి విపక్షంలోకి.. విపక్షం నుంచి అధికారపక్షంలోకి జంప్ చేస్తున్నారు. ఇందులోనూ అధికారపార్టీ నుంచి వీడుతున్నవారి సంఖ్య పెరుగుతుండటంతో పలు చోట్ల 'గులాబీ' అభ్యర్థులను కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో బూత్‌కమిటీలు, మహిళా గ్రూపులు, చోటామోటా నాయకులకు ప్యాకేజీలను ప్రకటిస్తున్నారు. ఉద్యోగ, కార్మిక, కాలనీ, కుల సంఘాలు, పలు యూనియన్ల వారిని మచ్చిక చేసుకునేందుకు తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఇదే సమయంలో పార్టీ ఫండ్ ఇంకా అందక కొన్ని చోట్ల విపక్ష అభ్యర్థులు 'చేతి' చమురును వదులుకుంటున్నారు. ఏదేమైనా గడపగడపకూ బంధు'ఘనం' తిరుగుతుంటే...ప్రత్యర్థి వ్యూహాలకు ప్రతివ్యూహాలు ఆలోచిస్తూ గెలుపుకోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి మిగతా 2 లో...

తారాస్థాయికి రేసు...

ఓటర్లనుఆకర్షించేందుకు నేతల ఎత్తులు

- సిరిసిల్ల, వేములవాడ సెగ్మెంట్లలో హోరాహోరీ ప్రచారం

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో అభ్యర్థుల మధ్య రేసు తారాస్థాయికి చేరుకుంది. ఇప్పటికే సిరిసిల్లలో 21మంది, వేములవాడ బరిలో 16 మంది అభ్యర్థులు ఉండగా.. బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గానే పోరు సాగుతోంది. ఈ ఇరుపార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు, ఆయా పార్టీల నేతలను, శ్రేణులను తమ పార్టీల్లో చేర్చుకునేందుకు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. మొన్నటి వరకు పార్టీల నుండి టికెట్ ఎవరికి వస్తుంది? బరిలో ఎవరు ఉంటారు? ఎవరు తప్పుకుంటారు? అనే దానిపై తీవ్ర ఉత్కంఠ, చర్చ సాగగా.. ఇప్పుడు అభ్యర్థులు ఫైనల్ అయ్యారు.. ప్రత్యర్థులు ఎవరో తెలిసిపోయింది. దీంతో హోరాహోరీగా ప్రచారం సాగుతోంది.


నవతెలంగాణ- తంగళ్ళపల్లి

గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ ప్రభావంతో వార్ వన్ సైడ్ కనిపించినా.. ఈసారి ఎన్నికల్లో గెలవడం అంత తేలికగా కనిపించడం లేదు. 'ఏ సామాజిక వర్గం ఎటువైపు, ఎవరు ఎటు పోతున్నారో..?' అన్నదే ప్రధానమైన చర్చ జిల్లాలో నెలకొంది. ప్రధానంగా జిల్లాలోని సిరిసిల్లలో మాత్రం చతుర్ముఖ పోటీఉండగా వేములవాడలో మాత్రం త్రిముఖ పోటీ నెలకొంది. ముఖ్యంగా వేములవాడలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే గట్టి పోటీ ఉండగా బీజేపీ తన స్థాయిలోపోటీపడుతోంది. సిరిసిల్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సహా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ మధ్య పోరు నెలకొంది. సిరిసిల్ల నియోజకవర్గంలో బీజేపీ రెబల్ అభ్యర్థి పోటీ చేయడం తో ఆ సామాజిక వర్గం బెడద అన్ని పార్టీల అభ్యర్థులకు తలనొప్పిగా మారింది. దీంతో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారంపై దష్టి సారించి ఓట్లను కొల్ల గొట్టేందుకు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రధానంగా సిరిసిల్ల నియోజకవర్గంలో 21మంది అభ్యర్థులు, వేములవాడ లో 16 మంది బరిలో ఉన్నారు.

సిరిసిల్లలో పద్మశాలీ ఓటర్లే కీలకం..

వరుసగా నాలుగుసార్లు బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ గెలిచిన విషయం తెలిసిందే. కాగా ఈసారి కూడా ఆయనే అభ్యర్థిగా బరిలో

వివరాలు 2 లో..





ఖాళీగా పవర్ లూమ్ గోదాముల్లో వడ్ల సంచులను నిలువ చేస్తున్న కార్మికులు

గోదాములుగా కార్ఖానాలు..

- అద్దెకిస్తున్న పవర్‌లూమ్ యాజమాన్యాలు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన టెక్స్టైల్ పార్క్‌లోని కార్ఖానాలు వరిధాన్యం గోదాములుగా మారాయి. పార్కులో ఉన్న వస్త్ర పరిశ్రమలు మూతపడటంతో యజమానులు అందులో ఉన్న అధునాతరమైన పవర్ లూమ్ లను విక్రయించి ఖాళీగా ఉన్న గోదాములను రైస్‌మిల్ యజమానులకు అద్దెకిస్తున్నారు. ధాన్యం కొనుగోలు ప్రారంభం కావడంతో సేకరించిన ధాన్యం నిల్వ చేయడానికి చోటు లేకపోవడంతో రైస్‌మిల్ యజమానులు ఈ టెక్స్టైల్ పార్కులోని ఖాళీగా ఉన్న పవర్లూమ్ కార్ఖానాలను అద్దెకు తీసుకుంటున్నారు. కనీసం ఒక్కో గోదాముకు రూ.15వేల నుంచి రూ.20వేలు అద్దె చెల్లిస్తున్నారు.



పవర్ లూమ్ గోదాములో వడ్ల సంచులను లోడ్ చేస్తున్న కార్మికులు

సర్వశక్తులూ ఒడ్డుతూ...

ప్రచారానికి మరో 9తొమ్మిది రోజులే గడువు.. తరువాత రెండు రోజులకు పోలింగ్ తేదీ... ప్రధాన పార్టీల అభ్యర్థులు సర్వశక్తులూఒడ్డేలా చేస్తున్నారు. ప్రచారంలో తెల్లవారకముందే బయల్దేరి ఏ రాత్రో ఇంటికి చేరుతున్నారు. ఈ క్రమంలో మొన్నటివరకూ వెన్నంటి ఉన్న కార్యకర్తలు, 'స్థానిక' సంస్థల నేతలు చేజారుతున్నారు. జోరుగా అధికారపక్షం నుంచి విపక్షంలోకి.. విపక్షం నుంచి అధికారపక్షంలోకి జంప్ చేస్తున్నారు. ఇందులోనూ అధికారపార్టీ నుంచి వీడుతున్నవారి సంఖ్య పెరుగుతుండటంతో పలు చోట్ల 'గులాబీ' అభ్యర్థులను కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో బూత్‌కమిటీలు, మహిళా గ్రూపులు, చోటామోటా నాయకులకు ప్యాకేజీలను ప్రకటిస్తున్నారు. ఉద్యోగ, కార్మిక, కాలనీ, కుల సంఘాలు, పలు యూనియన్ల వారిని మచ్చిక చేసుకునేందుకు తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఇదే సమయంలో పార్టీ ఫండ్ ఇంకా అందక కొన్ని చోట్ల విపక్ష అభ్యర్థులు 'చేతి' చమురును వదులుకుంటున్నారు. ఏదేమైనా గడపగడపకూ బంధు'ఘనం' తిరుగుతుంటే...ప్రత్యర్థి వ్యూహాలకు ప్రతివ్యూహాలు ఆలోచిస్తూ గెలుపుకోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

9రోజులే ప్రచార గడువుతో తాయిలాలకు రంగం సిద్ధం?

- ప్రచారంలో దూసుకుపోతున్న ప్రధాపార్టీల అభ్యర్థులు
- స్థానిక సంస్థల నేతల వలసలతో 'గులాబీ' పార్టీలో టెన్షన్
- బూత్‌కమిటీలు, మహిళాగ్రూపులకు ప్యాకేజీల ప్రకటనలు
- ఉద్యోగ, కార్మిక యూనియన్లు, కులసంఘాలపై దృష్టి
- పార్టీ ఫండ్ అందక కొన్నిచోట్ల విపక్ష అభ్యర్థుల అవస్థలు
- ప్రచారపథంలో గడపగడపకూ తిరుగుతున్న బంధు'ఘనం'..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కరీంనగర్, కోరుట్ల, హుజూరాబాద్ మినహా మిగతా అన్ని నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా (ద్విముఖపోరు) పోటీ సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రచారానికి ఇంకా తొమ్మిదిరోజులే గడువు ఉంది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి నేటికీ నేతలు రాజకీయ ఎత్తుగడలను మారుస్తున్నారు. తాజాగా కుల, మత సంఘాలు, రకరకాల యూనియన్లపై దృష్టి సారిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభావితం చూపే కులాల వారీగా ఉన్న సంఘాలకు తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఇదే సమయంలో కిందిస్థాయి నేతల్ని బుజ్జగించడం అభ్యర్థులకు తలనొప్పిగా మారింది. ముఖ్యంగా అధికారపార్టీలో ఇన్నాళ్లు 'స్థానిక' సంస్థల్లో కీలకంగా వ్యవహరించిన వారు 'హస్తం'గూటికి చేరుతున్నారు. అందులో ఎంపీపీలు, వైస్‌ఎంపీపీలు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌ల వరకూ ఉండటం అధికారపార్టీ అభ్యర్థులను అంతర్మథనంలో పడేస్తున్నాయి. మరోవైపు ఇలా పార్టీ మారినవారూ కొంత ఇరకాటంలో పడుతున్నారు. అప్పటిదాకా తమ వెన్నంటే ఉన్నవారు ప్రత్యర్థులు అవుతుండగా, ఇన్నాళ్లు ప్రత్యర్థులుగా ఉన్న వారి వెంట తిరగాల్సి వస్తోంది. ఇదే సమయంలో 'కండ్ల ఎదుటే ఎమ్మెల్యే కుర్చీ'.. కదలాడుతుంటే.. ఇన్నాళ్లు కొనసాగిన వైరాన్ని మర్చిపోవాలంటూ ఇతర పార్టీలనుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎంతోకొంత ముట్టజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మొత్తంగా అధికార, విపక్ష పార్టీల అభ్యర్థులు తమ వెంట వచ్చేవారికి ప్రత్యేక వాహనాలు.. ఖర్చులకు నగదు ఇస్తూనే.. మిగిలిన తొమ్మిది రోజుల్లో సొంత నేతల్ని వెంట తిప్పుకోవడానికి రూ.లక్షల్లో వెచ్చిస్తున్నారు.

బూత్‌కమిటీలు, మహిళాగ్రూపులకు ప్యాకేజీల ప్రకటనలు

ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో బూత్‌కమిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి వంద మంది ఓటర్లకు ఒక కమిటీని నియమించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీయే ముందువరుసలో ఉందని చెప్పవచ్చు. ఈ కమిటీల్లో 10 నుంచి 12 మంది సభ్యులకు తగ్గకుండా సభ్యులను చేర్చి రోజువారీ ఖర్చులను భరిస్తున్నారు. వీరి పనిని క్షేత్రస్థాయి పరిశీలిస్తే.. తమకు అప్పగించిన బూత్ పరిధిలో కుటుంబాల్లో ఓటర్లు ఏ పార్టీ వారు, ఏ అభ్యర్థిని సపోర్ట్ చేస్తున్నారో క్షుణ్ణంగా పరిశీలిస్తూ వ్యతిరేకంగా ఉన్నవారిని తమ లిస్టు నుంచి తొలగిస్తున్నారు. అలా తొలగించగా మిగిలిన వారికి తాయిలాలతో మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు ప్రచారానికి వాళ్లనే పిలుస్తున్నారు. పోలింగ్‌రోజున కూడా బూత్‌లకు తరలించే బాధ్యతలనూ తీసుకున్నారు.బూత్ కమిటీలు ఈ రకంగా పని చేస్తుంటే మహిళల ఓట్లు రాబట్టేందుకు మహిళా గ్రూపులకూ ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. ఇదే అదనుగా కొన్ని చోట్ల మహిళా గ్రూపులు ఇరు పార్టీల అభ్యర్థులకు జై కొడుతూ వారి ప్రచారాలకు వెళ్తున్నారు. అయితే చివరి వరకు వారు ఏ అభ్యర్థికి సపోర్ట్ చేస్తారో తెలియని ఆందోళన ఉన్నా.. వారిని మాత్రం చేజారకుండా ప్రతిరోజూ ఏదోఒక కార్యక్రమం పేరుతో బిజీ చేస్తున్నారు. గ్రూపునకు ఇంత మొత్తం ఇస్తామంటూ ముందస్తుగానే ప్యాకేజీలు ప్రకటిస్తున్నట్టు సమాచారం.

తారాస్థాయికి రేసు...

మొదటిపేజీ తరువాయి....

ఉండగా పలుమార్లు ఓటమి చవిచూసి ఈసారైనా గెలుపు ధీమాతో కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి కష్టపడుతున్నారు. బీజేపీ నుండి రాణి రుద్రమ రెడ్డి పెద్దగా పోటీనిచ్చే పరిస్థితి లేదు. సిరిసిల్లలో పద్మశాలి సామాజిక వర్గం అధికంగా ఉండడంతో ఆ వర్గం నుండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన సెస్ మాజీ వైస్ చైర్మన్, పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఉన్న శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు కలిసి మంత్రి కేటీఆర్ ను టార్గెట్ చేస్తూ ప్రచారం చేస్తున్నాయి. తిరిగి తోడుగా బీఎస్పీ అభ్యర్థి కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తన గెలుపునకు బాటలు వేస్తుందని మంత్రి కేటీఆర్ ధీమాగా ఉంటూ విస్తృతంగాప్రచారంలో ఉన్నారు. ఆయన అనుచరులు నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారాన్ని ప్రతిరోజూ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతే తమకు అనుకూలత అంటూ 'ఆరు గ్యారెంటీ'లను ప్రజలకు అందిస్తామంటూ కాంగ్రెస్ అభ్యర్థి కెకె ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక బీజేపీ మాత్రం కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్న ఒకే ఒక్క అస్త్రంతో ప్రచారం చేసుకుంటూ ప్రజల్లోకి వెళు తున్నారు. బీసీ బిడ్డనని, ఈ సారి తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి కోరుతున్నారు. కాగా సిరిసిల్ల పట్టణ ఓటర్లు, మండలాల ప్రజలు ఈసారి ఎవరికి పట్టం కట్టబోతున్నారో అనే ఆసక్తికర అంశం చర్చ తెరమీదకురావడం గమనార్హం.

వేములవాడలో అభ్యర్థుల ప్రచారహోరాహోరీ...

వేములవాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి చలిమెడ లక్ష్మీనర్సింహారావు, కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్, బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు లు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇక్కడ మాత్రం 16 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ప్రధాన పార్టీల తరపున ఎవరు బరిలో ఉన్నారో తేలడంతో పార్టీ శ్రేణులు సైతం సహనంతో అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తున్నారు. వీరి ముగ్గురి మధ్య 'నువ్వా.. నేనా?' అనే విధంగా హోరాహోరీగా పోటీ ఏర్పడింది.ప్రచారానికి 10 రోజుల గడువు మాత్రమే ఉండటంతో అభ్యర్థులంతా గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ఎత్తుగడలు వేస్తూ ముందుకెళుతున్నారు. వీరిలో విజయం ఎవర్ని వరిస్తుందో డిసెంబర్ 3న తేలనున్నది.

భారీగానే చేరికలు....

రోజురోజుకూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరికలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నుండి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నరసయ్య తో పాటు, సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామల పావని దంపతులు, సిరిసిల్ల మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ తో పాటు సిరిసిల్లాలని మరి కొంతమంది ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరోవైపు బీజేపీకి చెందిన జిల్లా ముఖ్య నాయకులు సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులతో పాటు వివిధ మండలాల కమలంపార్టీ నాయకులు, ఇతర పార్టీల శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరారు. ఇలా ఒకరిపార్టీల్లో శ్రేణులు మరొకరిపార్టీల్లో పోటీపడి చేరుతున్న క్రమంలో ఎవరివైపు గెలుపుతూకం పెరుగుతుందో వేచిచూడాల్సిందే.!

'పొన్నంకు గౌడ్‌ల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు'

నవతెలంగాణ - సైదాపూర్

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల గౌడ సంఘం నాయకులు సైదాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పొన్నం ప్రభాకర్‌కు గౌడన్నల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో గౌడ్‌ల అభివృద్ధి జరిగిందన్నారు. రిజర్వేషన్‌తోపాటు మహిళలకు 10/ శాతం 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం బీమా, కల్పించాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, తోపాటు భీమదేవరపల్లి జెడ్పీటీసీ సభ్యులు వంగ రవీందర్ గౌడ్, సైదాపూర్ మండల గౌడ సంఘం ఇన్చార్జి అనగోని వీరన్న గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ - సిరిసిల్ల



మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి

అసంఘటిత కార్మికుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. సిరిసిల్లలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ సోమవారం స్థానిక కొత్త బస్టాండ్ నుంచి గాంధీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ ఉంటుందని అనంతరం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి పార్టీ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కార్మికులకు ఎటువంటి సదుపాయాలు కల్పించాలి వేతనాల విషయంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారని పంతం రవి అన్నారు కావున ఈ ప్రాంతంలోని హమాలిరంగ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు బీడీ కార్మికులు పవర్లు కార్మికులు ఇక ఈ సమావేశానికి అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పంతం రవి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సామల మల్లేశం నల్ల చంద్రమౌళి అర్ధ వేణు సోమ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డిపాజిట్ గల్లంతు.. అంటే?

నవతెలంగాణ - భగత్‌నగర్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. ప్రచార సభలు, కార్యక్రమాల్లో డిపాజిట్ గల్లంతు అనే పదం మనం తరచూ వింటూ ఉంటాం. ఈ ఎన్ని ఫలానా పార్టీ అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కదని ప్రత్యర్థులు కామెంట్ చేస్తుంటారు. అయితే ఈ డిపాజిట్ గల్లంతు అనేదానిపై ప్రజల్లో చాలా మందికి అవగాహన లేదని చెప్పుకోవచ్చు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ఎన్నికల నిబంధనల మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసే రోజు నిర్ణీత నగదును డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది. ఎన్నికల బరిలో నిలిచిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5వేలు, జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.10వేల చొప్పున చెల్లించాలి. ఓటింగ్ తరువాత ఫలితాల్లో పోలైన ఓట్లలో ఆరింట ఒక వంతు ఓట్లు సాధించిన అభ్యర్థికి వారు చెల్లించిన డిపాజిట్ డబ్బులు తిరిగి చెల్లిస్తారు. అంతకంటే తక్కువ ఓట్లు వచ్చిన వారికి నగదు తిరిగి ఇవ్వడం జరగదు దీనినే డిపాజ్ గల్లంతుగా పరిగణిస్తారు.

నవతెలంగాణ
జగిత్యాల
సోమవారం | 20 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రజల కోసమే కాంగ్రెస్ పార్టీ

కాంగ్రెస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగారావు



మాట్లాడుతున్న నర్సింహరావు

నవతెలంగాణ-మల్లాపూర్

ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దొబ్బే బీఆర్ఎస్‌కు కాకుండా ప్రజల పక్షాన నిలబడే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కాంగ్రెస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం మండలంలోని చిట్టాపూర్, ధర్మారం, గుండంపల్లి, సాతారం, రేగుంట, వేంపల్లి, వెంకట్రావుపేట్, గొర్రెపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 ఏండ్లుగా స్థానిక ఎమ్మెల్యే అనేక అభివృద్ధి పనుల్లో కమీషన్లు తీసుకుంటూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతి రెడ్డి, పుంద్రా శ్రీనివాస్‌రెడ్డి, అల్లూరి మహేష్‌రెడ్డి, విజయేందర్ రెడ్డి, రఘు నీటి సంఘం మాజీ అధ్యక్షుడ ఏనుగు రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయి వివాహానికి ఆర్థిక సాయం



ఆర్థిక చేయూతను అందజేస్తున్న పునుగుటి కృష్ణారావు

నవతెలంగాణ- కొడిమ్యాల

మండలంలోని డబ్బు తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఎల్లె శ్రీనివాస్ లక్ష్మిల కుమార్తె గంగోత్రి వివాహానికి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు రూ.15216 ఆర్థిక సాయం అందజేశారు. కొద్ది సంవత్సరాల క్రితం గంగోత్రి తల్లి మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న నేతలు వివాహానికి ఆర్థిక చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి అక్బర్, ఆకునూరి మల్లయ్య, గంగయ్య, సత్తయ్య, మహిపాల్‌రెడ్డి, ఎల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె వివాహానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత



చేయూతను అందజేస్తున్న తోటి పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-కొడిమ్యాల

మండల కేంద్రానికి చెందిన బండారి శ్రీనివాస్ కుమార్తె విహానికి 1993-94 పూర్వ విద్యార్థులు రూ.30వేల ఆర్థిక సాయం ఆది వారం అందజేశారు. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీనివాస్‌కు తోటి మిత్రులు చేయూత నందించారు. మిత్రులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

కుటీర పరిశ్రమగా ఇసుక దందా!

దృష్టి సారించని మైనింగ్ శాఖ

నవతెలంగాణ-రాయికల్

రాయికల్ మండలంలోని శివాజీనగర్, మూటపల్లి గ్రామాల్లో ఇసుక వ్యాపారం కొందరికి కుటీర పరిశ్రమగా మారిపోయింది. కొందరు చోట మోట నాయకులు ఈ వ్యాపారానికి అండా దండాగా నిలుస్తున్నారు. మండలంలోని ఓ శాఖ అధికారికి ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5వేల చొప్పున ముడుపులు అప్పజెప్పుతున్నట్టు విమర్శలున్నాయి. కొత్తపేట, మూటపల్లి పెద్ద వాగులో నుంచి తెచ్చిన ఇసుకను ఆయా గ్రామాల్లో ఇండ్ల ముందు వెనుక ఖాళీ స్థలాల్లో జాలి పట్టి సన్నపు ఇసుకను పట్టణాలకు సరఫరా చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి.



కొత్తపేట శివారు వాగులో నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు

ఆగని అక్రమ ఇసుక రవాణా..

ఈ నెల 17న యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించకపోగా వారి అండ దండలతోనే యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న ఆరోపణలకు బలం చేకూరు తుంది. రాత్రి పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక రవాణా జరుగుతున్న అధికారుల చూపు మాత్రం ఆ వైపు పడటం లేదు.



శివాజీనగర్‌లో అక్రమ ఇసుక నిల్వలు

దృష్టి సారించని మైనింగ్ శాఖ..

వాస్తవానికి మట్టి, ఇసుక దందాలపై మైనింగ్‌శాఖ ప్రధానంగా దృష్టి సాధించాల్సిన అవసరం ఉంది. కానీ ఆ శాఖ అధికారులు సర్కారీ అల్లుళ్ళలాగా ఆఫీసులకు పరిమితం కావడంతో ఇసుక అక్రమ రవాణా జబర్దస్తీగా సాగుతోంది. మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుంచి తీసుకొచ్చిన ఇసుకను పట్టణాల్లోని సిమెంట్ బ్రిక్స్,బిల్డింగ్ నిర్మాణ వ్యాపారస్తులకు విక్రయిస్తున్న ఏ శాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది.



జాలి పట్టి రవాణాకు సిద్ధం చేసిన ఇసుక డంపులు

పోలీసులపై దాడి..

గతంలో శివాజీనగర్‌కు చెందిన పలువురు వెంకట్రావుపేట గోదావరి నుంచి రాత్రుల్లో అక్రమ ఇసుక రవాణా చేసే సమయంలో మల్లాపూర్ పోలీసుల పై దాడి చేసిన ఘటనతో ఆ గ్రామంలో తనిఖీల కోసం వెళ్ళాలంటేనే అధికారులు జంకుతారని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇసుక దందాపై దృష్టి సాధించక పోతే అధికారులే వారికి సహకరిస్తున్నారనే చర్చ బలపడనుంది.

ఎంపీ అరవింద్ అహంకారం తగ్గించుకోవాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజ్జరపు శ్రీనివాస్

నవతెలంగాణ -మెట్‌పల్లి

ఎంపీ అరవింద్ తన అహంకారం తగ్గించుకోవాలని కాంగ్రెస్ నాయకులు బెజ్జరపు శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్‌రావుపై అరవింద్ చేసిన వ్యాఖ్యలను ప్రెస్‌మీట్‌లో తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న అదర అభిమానాన్ని జీర్ణించుకోలేక అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఎంపీ



మాట్లాడుతున్న బెజ్జరపు శ్రీనివాస్

అరవింద్ మాటలు జబర్దస్త్ కామెడీ షోను తలపిస్తున్నాయని విమర్శించారు. ఎంపీ మాటలు వింటే నియోజకవర్గంపై ఎటువంటి అవగాహన లేదని అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 54వేల ఓట్లు వచ్చాయని,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు కంచుకోటనేనన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో నీమీద 20వేల ఓట్ల మెజారిటీ రాకుంటే రాజకీయ సన్యాసం తీసుకొంటానని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ, మెట్‌పల్లి మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, మెట్‌పల్లి పట్టణ కార్యదర్శి కంబ సురేష్ పాల్గొన్నారు.

నేటి యువతే రాష్ట్రానికి వెన్నుముక



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- బుగ్గారం

నేటి యువతే రాష్ట్రానికి వెన్నుముక అని జడ్పీటీసీ బాదినేని రాజేందర్ అన్నారు. బుగ్గారం మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు కట్ట రాజేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యూత్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ..మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో యువత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కట్ట రాజేందర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొ న్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాదినేని రాజమణి, వైస్ ఎంపీపీ జోగినీ పెల్లి సుసెందర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, బుగ్గారం సర్పంచ్ మూల సుమలత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క జితేందర్, ఉప సర్పంచులు రామకృష్ణగౌడ్, నరేష్,గంగాపూర్ సర్పంచ్ జగన్ పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

నవతెలంగాణ-గోదావరిఖని:

రాష్ట్రంలో దోపిడి, నిరంకుశ పాలన చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలు గద్దె దించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గోదావరిఖని శారదా నగర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దోపిడీ నిరంకుశ పాలన పై పోరాటం చేసి ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అన్నారు. ఈ ఎన్నికలలో రామగుండం అభ్యర్థి రాజ్ ఠాకూర్‌ను ఓటేసి గెలిపించాలని కోరారు. మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తే తెలంగాణ అభివృద్ధి ఉండదు... ప్రజలకు ఆటంకాలు ఎదురవుతాయని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కోరుకంటి చందర్ విజయం సాధించాలని పాదయాత్ర

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపొం దాలని ఆకాంక్షిస్తూ ఆదివారం ఎన్టీపీసీ చిలకయ్య గుడి దగ్గర నుంచి రాముని గుండాల వరకు ఎన్టీపీసీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈదునూరి పర్వతాలు, పోన్నం విజయ్, వోల్లాల మల్లేష్, వీరాలాల్, బడుగు వంశీ, కంది సతీశ్, అనిల్ రావు, కరుణాకర్, సత్యంలు పాదయాత్ర చేపట్టారు. రామగుండం కోరుకంటి చందర్ రెండోసారి విజయం సాధించాలని వారు భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు రమణారెడ్డి, కల్వచర్ల కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్, గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్‌రావు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ

జగిత్యాల

సోమవారం | 20 నవంబర్ 2023 | www.navatelangana.com

మ్యానిఫెస్టోలో సంక్షేమ మంత్రం

- మూడు ప్రధాన పార్టీల ఎన్నికల హామీ
- 'కేసీఆర్ భరోసా'తో బీఆర్ఎస్, అభయహస్తం'తో కాంగ్రెస్!
- సకల జనుల సౌభాగ్య తెలంగాణతో బీజేపీ
- బీజేపీ మ్యానిఫెస్టోపై ప్రజల్లో సందేహాలు



నవతెలంగాణ-జగిత్యాల

మూడు ప్రధాన పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలు విడుదల చేశాయి. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ఆ హామీలను అమలు చేస్తామని చెబుతున్నాయి. నెల క్రితమే బీఆర్ఎస్ కేసీఆర్ భరోసా ప్రకటించగా ఈనెల 16న కాంగ్రెస్ అభయహస్తం ఇచ్చింది. శనివారం బీజేపీ సకల జనుల సౌభాగ్య మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఇప్పటి వరకు ఒక విధంగా సాగిన ప్రచారం ఈ మిగిలిన రోజుల్లో హామీలను వివరిస్తూ జోరుగా సాగే అవకాశం ఉంది.

పార్టీ అభ్యర్థులను ముందుగా ఖరారు చేయడంతో పాటు బీఆర్ఎస్ నెల క్రితమే ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో కేసీఆర్ భరోసా పేరిట వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లారు. సామాజిక పింఛన్లను విడతల వారీగా రూ.5 వేలకు పెంచడం, కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా, దళితబంధును కొసాగించడం, రైతుబంధు రూ.10 వేల నుంచి విడుతల వారీగా రూ.16 వేల వరకు పెంచడం వంటి పథకాలను ప్రకటించారు.

ఇక కాంగ్రెస్ మ్యానిఫెస్టోను శుక్రవారం హైదరాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో విడుదల చేశారు. ఆరు గ్యారంటీలు, రైతు, యూత్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ డిక్లరేషన్‌లతో పాటు అదనంగా వివిధ సంక్షేమ పథకాలను ఇందులో ప్రకటించారు. ధరిణికి బదులు భూమాత పోర్టల్ తీసుకురానున్నట్టు పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై హామీ ఇచ్చారు.

ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ.10 లక్షల వరకు పెంపు, మహిళలకు, ఆడ పిల్లలకు ఆర్థిక సాయం, కులాలు, రిజర్వేషన్లు వంటి అంశాలను ప్రస్తావించారు. ఇక శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హైదరాబాద్‌లో బీజేపీ మ్యానిఫెస్టోను ప్రకటించారు. ధరణి స్థానంలో మీ భూమి వ్యవస్థ, కేంద్ర పథకాల అమలుకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, మత ప్రతిపాదికన రిజర్వేషన్ల తొలగింపు, బీసీ, ఎస్టీ, ఎస్సీలకు రిజర్వేషన్లు, తెలంగాణ సీఎంగా బీసీని ప్రకటించారు.

ప్రచారానికి మరికొద్ది రోజుల సమయం మాత్రమే మిగిలింది. ఈ నెల 30న పోలింగ్ ఉండగా దానికి 48 గంటల ముందుగానే ప్రచారం పరిసమాప్తం అవుతుంది. బీఆర్ఎస్ ఇప్పటికే తమ మ్యానిఫెస్టోపై విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇక కాంగ్రెస్, బీజేపీలు తమ హామీ పత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై ప్రచారంలో ముందుకు తీసుకెళ్లారు.

బీజేపీ మ్యానిఫెస్టోపై ప్రజల్లో సందేహాలు..

బీజేపీ ప్రకటించిన మ్యానిఫెస్టోల్లో ప్రకటించిన చాల అంశాలు కేంద్రంలో ఉన్న వారి ప్రభుత్వామే అమలు చేసేవి ఉన్నాయి. ముఖ్యంగా పెట్రోల్, డిజిల్‌పై వ్యాట్ తగ్గింపు, ఫ్రీ గ్యాస్, ఫీజుల నియంత్రణ చేస్తామని చెప్పారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గించి, ఫీజుల నియంత్రణకు ప్రత్యేకంగా చట్టం తీసుకొచ్చే అంశం కేంద్ర ప్రభుత్వానిదే అని చర్చ జరుగుతోంది. ఇలా కాకుండా మ్యానిఫెస్టోలో ఇచ్చిన చాలా అంశాలు కేంద్ర ప్రభుత్వమే అమలు చేసేవి ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

అధికారం కోసం కాంగ్రెస్ తండ్లాట

ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-ధర్మపురి

కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం తండ్లాట పడుతోందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ధర్మపురి నియోజకవర్గ పట్టణం కేంద్రంలో ఆమె ఆదివారం పర్యటించారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ తల్లి పేగు బంధం అని అన్నారు. కాంగ్రెస్ అధికార దాహంతో పచ్చబడ్డ తెలంగాణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ మీద బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, జెడ్పీ చైర్మన్ దావ వసంత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పింఛన్ డబ్బులు అందజేసిన వృద్ధురాలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలంలోని పోరండ్ల గ్రామంలో సమళ్ళ నర్సమ్మ తనకు వచ్చే రూ.2వేల పింఛన్‌ను బీఆర్ఎస్ జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్‌కు విరాళం అందజేసింది.



డబ్బులు అందజేస్తున్న వృద్ధురాలు

నిరుపయోగంగా మార్కెట్ మరుగుదొడ్లు



చెత్తతో నిండిన మార్కెట్ వద్ద గల మరుగుదొడ్లు

నవతెలంగాణ-రాయికల్

రాయికల్ పట్టణంలోని అంగడిబజార్ పాత బస్‌స్టాండ్ నిత్యం ప్రయాణికులు రద్దీగా ఉండే ప్రదేశం. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఖానాపూర్, నిర్మల్ బస్సులు వస్తుంటాయి. ప్రతి శనివారం జరిగే మార్కెట్‌కు కూరగాయలు విక్రయించేందుకు ఇతర గ్రామాలకు చెందిన మహిళలు వస్తుంటారు. పట్టణంలో ప్రయాణికులు, వ్యాపారస్తులు, ప్రజలు కాలకృత్యాలు తీర్చుకుందామంటే పరుగులు తీయాల్సిందే. మార్కెట్ వద్ద ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ, పర్యవేక్షణ కరువై నిరుపయోగంగా మారిపోయాయి. ఇక అంగడిబజార్ సమీపంలోని మరుగుదొడ్లకు కూడా నీటి సౌకర్యం లేకపోవడంతో అధ్వానంగా మారిపోయాయి. విసర్జన బయటకు పోయే పైపు లైన్ మూసుకుపోయి మూత్రశాలలు కంపుకొడుతున్నాయి .రూ.25 కోట్లతో చేసిన పట్టణ ప్రగతి, స్వచ్ఛ భరత్‌కు ఇదే నిదర్శనమా అంటూ కొందరు ప్రయాణికులు, వ్యాపారస్తులు విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం,అధికారులు స్పందించి మరుగుదొడ్లు,మూత్రశాలలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.



అంగడి బజార్ సమీపంలోని మూత్రశాలలు

అభివృద్ధి చూసి ఓటేయండి..

జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల మండలంలోని పొలాస, హైదర్‌పెల్లి, పోరండ్ల, బాలపెల్లి గ్రామాల్లో సంజయ్‌కుమార్ కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ది గరీబోల్ల ప్రభుత్వం అని, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రూ. 200 ఉన్న పెన్షన్‌ను రూ.2 వేలకు పెంచి పేద వర్గాలకు మేలు చేశామని చెప్పారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు రూ. 3వేల పెన్షన్ ఇస్తామని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో ప్రకృతి వనాలు, రైతుల కోసం పోరండ్ల గ్రామంలో గోదాం నిర్మాణం చేపట్టామని తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు భూములకు తహసీల్, నీటి తీరువా వసూలు చేశారని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసింది బీఆర్ఎస్ మాత్రమే అని తెలిపారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు దామోదం రావు, ఎల్లారెడ్డి, దావా సురేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి 'సంకె' చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ- కొడిమ్యాల

మండల కేంద్రానికి చెందిన ఎడ్ల శ్రీను ఇంట్లో ప్రమాదశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నిత్యవసర సరులకు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గబీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవి శంకర్ తక్షణ సహాయం కింద రూ.10వేల ఆర్థిక సాయంతోపాటు దుస్తులు, నిత్యవసర సరుకులను అందజేశారు. ఎంపీపీ మేనేని స్వర్ణలత విండో చైర్మన్ మేనేని రాజనం నరసింగరావు, సుంకే దీవెన, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, స్థానిక ఎంపీటీసీ సామల లక్ష్మణ్ బారాస మండల అధ్యక్షుడు పులి వెంకటేష్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మమ్మద్ నసీరుద్దీన్ ,నాయకులు ఏలేటి నరసింహారెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల విన్నూత ప్రచారం

నవతెలంగాణ-మల్లాపూర్



ప్రచారం చేస్తున్న నూతన వధూవరులు

మండలంలో కాంగ్రెస్ అభిమానులు వినూత్న ప్రచారానికి తెర లేపుతున్నారు. చిట్టాపూర్ గ్రామ యువకుడు బాల్సని ప్రణయ్‌గౌడ్ కీర్తన వారి వివాహ వేడుకలో తమ అభిమాన నాయకులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతి గుర్తుకు ఓటు వేయాలని, నూతన వధూవరులు బంధువులను వివాహ వేడుకలు ప్రచారం నిర్వహించారు. నర్సింగరావుకు ఓటు వేయాలని కోరిన వధూవరులను బంధువులు ఆసక్తిగా తిలకించారు.

మరమ్మతులు ఎప్పటికీ పూర్తయ్యేను?

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



తవ్విన గుంత

జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్‌కి వెళ్లే మార్గంలో అగ్నిమాపక శాఖ కార్యాలయం ఎదురుగా మరమ్మతుల నిమిత్తం రోడ్డును తవ్వి వది లేశారు. అధికారుల అసంపూర్తి పనులతో ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అసలే ప్రధాన రహదారి ఆపై బస్టాండ్ సమీపంలో ఇలా పనులను అసంపూర్తిగా చేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఇప్పటికైనా అధికారులు పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

రాఘవపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-మల్లాపూర్



ప్రచారం చేస్తున్న నాయకులు

మండలంలోని రాఘవపేట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, పార్టీ జిల్లా సభ్యులు డీలర్ మల్లయ్య, అధికార ప్రతినిధి ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్‌రావు, సర్పంచ్ పోరం అధ్యక్షుడు శ్రీనివాస్, పీఎసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపెట్ గ్రామానికి చెందిన రిజిస్ట్రేషన్ కార్యాలయ ఉద్యోగి గుడికందుల శ్రీధర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.

అవకాశం ఉన్నా... ఎమ్మెల్యే అభివృద్ధి చేయలేదు

▸ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



ప్రచారం నిర్వహిస్తున్న పుట్ట మధు

నవతెలంగాణ-మంథని

ప్రతిపక్ష ఎమ్మెల్యేగా గొప్పగా అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రయత్నం చేయని చరిత్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుదని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ విమర్శించారు. మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మం డలం గండికామారం, కిష్టపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యేగా భూపాలపల్లి, పెద్దపల్లిలో జరిగే జిల్లా పరిషత్ సమావేశాలకు ఏనాడు హజరు కాలేదని, అక్కడ దళితబిడ్డ, ఇక్కడ బీసీబిడ్డగా మేము చైర్మన్‌లుగా ఉన్నామని సమావేశాలకు రాలేదన్నారు. ఐదేండ్లలో ఒక్కసారైన గ్రామాలకు వచ్చి ప్రజల గురించి తెలుసు కున్నారా అని అన్నారు. తనకు నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక అభివృద్ధి పనులతో పాటు సేవలు అందించానని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశారని,మళ్లీ అధికారంలోకి రాగానే ప్రజాహిత పథకాలను అమలు చేస్తామన్నారు. గృహలక్ష్మిపథకం ద్వారా గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి ఇళ్లు మంజూరీ చేయించి మూడులక్షలతో పాటు తాను కొంత సాయం చేసి ఇంటి నిర్మాణం తానే చేయిస్తానన్నారు.ప్రతి ఇంటి నిర్మాణంలో తన సాయం ఉండేలా చూస్తానని భరోసా ఇచ్చారు.అలాగే గతంలో సామూహిక వివాహాలు చేసినట్లుగానే ప్రతిపేదింటి ఆడబిడ్డకు పెండ్లి చేస్తానని,పేద విద్యార్థుల ఉన్నత చదువుకు హైదరాబాద్‌లో హస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదవించే బాధ్యత తనదేనన్నారు.తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీ సేవకుడిగా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

నాయకుడు కావాలా ?
సేవకుడు కావాలా ?

ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మంథని

ఐదేండ్లకోసారి ఓట్ల కోసమే వచ్చే నాయకుడు కావాలా..? గెలిచినా, ఓడినా ప్రజల కోసమే పనిచేసే సేవకుడు కావాలా అని ఓటర్లు ఆలోచించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని ఆరో(6)వార్డు బోయిన్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని ఆమె ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయినా పుట్ట మధూకర్ ఇక్కడే ఉండి ప్రజలకు సేవలు అందించారని ఆమె తెలిపారు. అదే మన ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మళ్లీ ఓట్ల సమయంలోనే కన్పిస్తున్నా డన్నారు. 2014లో పుట్ట మధూకర్‌ను ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నాలుగేండ్లలో ఎంతో అభివృద్ధి చేశారని, ఎంతో మంది పేదలకు సాయం అందించారని ఆమె గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, ఐదేండ్లు నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తామని ఆమె హమీ ఇచ్చారు.ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు,వార్డు కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

కేసీఆర్, మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

- ▸ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేస్తాం
- ▸ మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- ▸ కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఏఐసీసీ సెక్రెటరీ,ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మంథని

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్, పబ్బం గడుపుతున్నారని, కేసీఆర్ ప్రభుత్వ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మన్యంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ హయంలో రూ.185లకే అమ్మ హస్తం పేరిట నిత్యావసర సరుకులు అందజేశా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సన్న బియ్యం,అర్హులకు రేషన్ కార్డులు, పార్టీలకతీతంగా కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళు లు, అందజేస్తామన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో ద్వారా అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన6 గ్యారంటీ పథకాలు, మహాలక్ష్మి పథకం, మహిళ లకు ప్రతి నెల రూ.2,500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసాగా 2 లక్షల రుణమాఫీ ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరానికి రూ. 15,000, వ్యవసాయ కూలీలకు రూ. 12,000, చొప్పున ఇవ్వడం జరుగు తుంద న్నారు. అధికారంలోకి వచ్చిన100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17లోపు నియామకాల పూర్తి చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెలా రూ.4000 నిరుద్యోగ భృతి అందిస్తామని, ప్రత్యేక చట్టంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ చేస్తామ న్నారు. మంథని నియోజక వర్గంలో విద్యా,వైద్య రంగానికి పెద్దపీట వేస్తామన్నారు.

చందర్ గెలుపుకోసం పాదయాత్ర



నవతెలంగాణ-గోదావరిఖని:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ రెండోసారి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ గోదావరిఖని నుంచి శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త, కోరుకంటి వీరాభిమాని తాండ్ర ప్రకాష్ వేములవాడ వరకు పాదయాత్ర ప్రారంభించాడు. కాగా ఆదివారం పెద్దపల్లి మండలంలోని గర్రెపల్లి వరకు పాదయాత్ర చేరుకోవటంతో ఓ శుభాకార్యానికి రామగుండం నుంచి కరీంనగర్‌కు వెళుతున్న పెద్దంపేట ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధూకర్ రెడ్డి, కరివేద శ్రీనివాస్‌రెడ్డిలు కలిసి సంఘీభావం తెలిపి మంచినీళ్ల బాటిల్, కూల్ డ్రింక్స్ అందజేసి, అభినందించారు.

విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజవర్గ పరిధిలోని పలు పాఠశాలల్లో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ ఆదేశాల మేరకు ఎంఈవో సంపత్ రావు ఆధ్వర్యంలో ఓటు హక్కు, రాజ్యాంగ ప్రాథమిక హక్కులు, తదితర అంశాలపై విద్యార్థులకు ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజవర్గ పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీ శాంతినికేతన్ హైస్కూల్, జడ్పీహెచ్ఎస్, ఎన్టీపీసీ సెయింట్ క్లైయిర్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యత, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సంపత్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యత, అవగాహన వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారికి తెలియజేయాలన్నారు. కార్యక్ర మం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో సీతంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావుల రాజ్ కుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథనిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు సైనికుల్లా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓదెలు, డైరెక్టర్ ఓదెలు, యూత్ నాయకుడు నరేష్, మాజీ అధ్యక్షుడు మల్లేష్, కన్నూరి ఓదెలు, కుమారస్వామి, రాయమల్లు తదితరులున్నారు.



జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి

▸ రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:

పచ్చని పొలాల్లో కార్చిచ్చు పెట్టే వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయడానికి వస్తున్నారని, జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. అంతర్గాం మండల కేంద్రంలో బూత్ ఇన్‌ఛార్జిలతో ఆయన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్గాం మండలంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్స్, డ్రైనేజ్‌లు, కమ్యూనిటీ హాళ్లు, మండల కేంద్రం, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో ఆఫీస్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు తాను ఏర్పాటు చేయించినవేనని అన్నారు. 80 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకం తెస్తే ప్రస్తుత శాసన సభ్యుడు తట్టెడు మట్టి తీయలేక రైతుల ఉసురు పోసుకున్నారనిఅన్నారు. కొత్తగా పోటీ చేస్తానని వస్తున్న మరొక అభ్యర్థి ఇంకా చాలా భయంకర వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇరువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు వీధి రౌడీల్లాగా ప్రవర్తిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఇలాంటి వారు చట్ట సభల్లో ఉంటే ప్రమాదకరం అని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా వజ్రం గుర్తుతో మీ ముందుకు వస్తున్నానని, ఆశీర్వదించి నాకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాడ నారాయణ రెడ్డి, బొడకుంట సుభాష్, ధరణి సంజీవ్, మాజీ ఎంపీటీసీలు లగిశెట్టి సునీత తిరుపతి, ధరణి సత్యం, పెంటకోట ఆనంద్, పాల్గొన్నారు.

సత్యనారాయణకే మా ఓటు అంటున్న అంతర్గాం యువత

సోమారపు సత్యనారాయణకే మా ఓటు అని అంతర్గం యువత అంటున్నారు. అంతర్గాం మండల కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన యువకులు, ఎస్ఎస్ టీం మండల సభ్యులు పెంటకోట ఆనంద్, రాజుల ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణకు అండగా ఉంటామని కండువా కప్పుకొని ఆయనకు మద్దతు తెలిపారు. ఆయనకు మద్దతుగా చేరిన వారిలో బిరుదుకోట రవి, మున్నూరు తరుణ్, కడియాల సన్ని, చాపల శేకర్, గందరపు శివ, రాజు, బాపన్నలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట శైలజ



ఆశీర్వదిస్తున్న మంథని మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో కట్ల లక్ష్మి వీరాచారి కుమార్తె ప్రసన్న ప్రదీప్, పసన నిర్మల నర్సింగం కుమార్తె సంధ్య శ్రీనివాస్ వివాహ మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించారు.

నవతెలంగాణ 6
పెద్దపల్లి
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

అభివృద్ధికి పట్టం కట్టండి

▸ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



క్రీడాకారులతో ఫుట్ బాల్ ఆడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోదావరిఖని:
ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఎమ్మెల్యే చందర్ వాకర్స్‌ను, క్రీడాకారులను కలిసి ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానిక స్టేడియ ంలోని సౌకర్యాలు కల్పనకు సింగరేణి అధికారులతో మాట్లాడా నని, టెండర్ ప్రాసెస్‌లో ఉన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. 8వ కాలనీ స్టేడి యంలో ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో క్రికెట్ క్రీడాకారుల నెట్ ప్రాక్టీస్ కోసం సంబంధిత నెట్‌ను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. 10 ఏళ్ల కాలంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా చేశారని, రాబోయే ఎన్నికల్లో మరొకసారి అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతారని ఆయన అన్నారు. రామగుండం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు ఆయన చెప్పారు. రాబోయే కాలంలో గోదావరి నదిలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రామగుండంలో జరిగిన అభివృద్ధిని చూసి తనను గెలిపించాలని ఎమ్మెల్యే చందర్ అభ్యర్థించారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా ఉండి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే వెంట నాయకులు మాదాసు రామ్మూర్తి, పీటీ స్వామి, కౌటం బాబు మెతుకు దేవరాజ్, బెండే నాగభూషణ్ గౌడ్, డాక్టర్ శ్రీహరి, తోకల రమేష్, అక్షర మల్లేష్, కొర్రి ఓదెలు, అనుముల కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దివంగత నేత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 106 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి 30 వతేదీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయరమణరావును గెలిపించాలని, జూలపల్లి మండలం నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులను కోరారు.

బీఎస్పీలోకి భారీ చేరికలు



నవతెలంగాణ-మంథని
మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం సింగారం, బోర్లగూడెం గ్రామాలలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, గ్రామ యువకులు దాదాపు100 మంది బీఎస్పీ పార్టీలో చేరారు. బీఎస్పీ పార్టీలోకి చేరిన నాయకులకు మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మంథని
ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మల్లేపల్లి,నాగారం, కన్నాల, చిల్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బాణయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగ రావు,మండల ప్రచార అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్‌లు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడుకుందాం



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ గర్ల్స్ హాస్టల్‌లో జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ బాలల హక్కుల ప్రాముఖ్యత, హెల్ప్‌లైన్ నెంబర్ 1098, బాలల పరిరక్షణ, లింగ వివక్షత, గుడ్ టచ్,బ్యాడ్ టచ్, బాలికల ఉన్నత చదువు గురించి అనేక అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కోసం వ్యాస రచన, డ్రాయింగ్, క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జి.లావణ్యలు పాల్గొన్నారు.

చందర్ విజయం సాధించాలని పాదయాత్ర



పాదయాత్రను ప్రారంభిస్తున్న నారదాసు

నవతెలంగాణ-గోదావరిఖని:
కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని, రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వల సాగర్, రాచర్ల నవీన్ కుమార్, ప్రేమ్ కుమార్, మెగుసాల సందీప్ రెడ్డిలు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్రను చేపట్టారు. కార్యక్రమాన్ని రామగుండం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జీ నారదాసు లక్ష్మణ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రామగుండంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎంగా విజయం సాధించడం ఖాయమన్నారు. రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌ని గెలిపించేందుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, పర్లపల్లి రవి, బెందే నాగభూషణంగౌడ్, మైసరాజేష్, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

నిరుపేద పిల్లలకు పాకెట్ మనీ అందజేత



పాకెట్ మనీ అందజేస్తున్న బిషప్

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని సీఎస్ఐ సెయింట్ పాల్స్ చర్చ్ సండేస్కూల్ విద్యార్థుల్లో సేవ సంకల్పాన్ని అవిష్కరించటం కోసం జ్యోతి గాంధీ జయంతిని పురస్కరించుకొని జ్యోతిగాంధీ పౌండేషన్ నిర్వహణలో పిల్లలకు ఆదివారం పాకెట్‌మనీ అందించారు. ఈసందర్భంగా పౌండేషన్ నిర్వహణను సీఎస్ఐ కరీంనగర్ అధ్యక్ష మండల పీఠాధిపతి రైట్ రెవరెండ్ డాక్టర్ కె.రూబెన్ మార్క్ బిషప్ తండ్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టరేట్ చైర్మన్ రెవరెండ్ యం.లక్ష్మన్ జాకబ్, రామగుండం పాస్టర్ రెవరెండ్ దివాకర్, పౌండేషన్ కార్య నిర్వాహ కులు దయానంద్ గాంధీ, వందన్ రాజ్, స్కూల్ బాధ్యులు రూప తదితరులున్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూతురు ఉజ్వల జన్మదినం సందర్భంతో పాటుగా, రామగుండం లయన్స్‌క్లబ్ మగువ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి జన్మదినం సందర్భంగా, కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు కూతురు తేజ శ్రీ జన్మదినం సందర్భంలో కూడా రాంనగర్‌లోని రెండు అంగన్‌వాడీ బడుల్లో పాకెట్ మనీ అందించారు.

వృద్ధురాలు ఆత్మహత్య



నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం కాసర్లగడ్డకు చెందిన మారం సుగణమ్మ (70) అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధ పడు తూ మనస్థాపానికి గురైన ఆదివారం పురుగుల మందు సేవించి మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కూతుర్లు, ఒక కొడుకు ఉండగా, ఇద్దరు కూతుర్లు, కొడుకు అనారోగ్యంతో గతంలో మృతి చెందారు. అయితే అనారోగ్యాలతో బాధ పడుతున్న సుగణమ్మ మనస్థాపానికి గురై, ఆదివారం పురుగుల మందు సేవించి, ఇంటి నుంచి బయటకు వెళ్లిన క్రమంలోనే కింద పడిపోయి శబ్దం వచ్చినట్టుగా భర్త వీరారెడ్డి తెలిపారు. అనారోగ్య కారణాలతో తన భార్య సుగుణమ్మ పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 9వ, 33వ డివిజన్, 44వ డివిజన్ మహవీర్ యూత్, ప్రజలు సుమారుగా 100 మంది, 11వ డివిజన్‌కు చెందిన 150 మంది రామగుండం శాసనసభ్యుడు కోరుకంటి చందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం బంగారు తెలంగాణగా అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవు తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ సైనికులు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను క్షేత్ర స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకు పోవాలని సూచించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ జనగామ కవిత సరోజిని, నాయకుడు తోకల రమేష్, వడ్డేపల్లి శంకర్, ఐ.సత్యం, కౌటం బాబు, జక్కుల తిరుపతి, బయ్యపు ప్రభంజన్ రెడ్డి, కోడి రామకృష్ణ, మోహిద్ సన్నీ, నీరటి శ్రీనివాస్, సింహాచలం రత్నాకర్ దాసరి ఎల్లయ్య, బెందే నాగభూషణంగౌడ్ ఉప్పులేటి తిరుపతి, జడ్సన్ రాజ్, దాసరిశ్రీనివాస్, రామిళ్ల రాజ్‌కుమార్, వడ్డేపల్లి క్రాంతి, సాతూరి శ్రీనివాస్, శ్రీహరి, ఉదయ్ తదితరులున్నారు.



పని చేయని ఎమ్మెల్యేకు ఓటేసుడెందుకు

- సీఎం కేసీఆర్ పాలనలోనే గొప్ప పథకాలు
- పుట్ట మధూకర్ గెలుపుతో మంథని రూపురేఖలు మారుతాయి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-రామగిరి

ఓట్లేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదేండ్లు పదవిలో ఉండి ఏ పనిచేయనోళ్లకు మళ్లీ ఓటువేసుడెందుకని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలోని వాణి సెకండరీ పాఠశాల ఆవరణలోని గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద బహిరంగ సభలో ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత,బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌తో కలసి ఆమె పాల్గొని ప్రసంగించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని, ఈ ఐదేండ్ల కాలంలో ఎమ్మెల్యేను ఎంత మంది కలిశారో..ఎంత మంది పని చేసిపెట్టాడని ఆలోచన చేయాలన్నారు. సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యే దగ్గరకు పోతే మా సర్కార్ లేదని చెప్పినోళ్లకు మళ్లీ ఓటు వేసుడెందుకని ఆమె ప్రశ్నించారు. గత ఎన్నికల్లో పుట్ట మధూకర్‌ను ఓడించినా..ఇక్కడే..మీ మధ్యలోనే ఉంటూ మీకు సేవలు అందించారని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ఆమె తెలిపారు. ఇప్పటికే తొమ్మిదేండ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రతి గడపకు సంక్షేమఫలాలు అందాయన్నారు. ఇప్పటికే పోడుభూములకు హక్కు పత్రాలు ఇచ్చి రైతుబంధు కూడా అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల మంథనిలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మధును గెలిపిస్తే మంథని అభివృద్ధికి వేయికోట్లు ఇస్తానని ప్రకటించారని, ఏ నియోజకవర్గానికి ప్రకటించని ముఖ్యమంత్రి కేసీఆర్ మంథనికి వేయికోట్లు ప్రకటించారంటే సీఎం కేసీఆర్ మంథనిని దత్తత తీసుకున్నట్లేనని ఆమె అన్నారు. 2014లో మధును గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. మంథని ప్రాంత ప్రజలు కాంగ్రెస్‌పార్టీ నుంచి పీవీ నర్సింహారావును ప్రధాని స్థాయికి పంపించారని, అలాంటి గొప్పనాయకుడికి ఆ పార్టీ నేతలు గౌరవించకుండా అవమానించారని అన్నారు. కానీ పీవీ నర్సింహరావుకు బీఆర్ఎస్‌ప్రభుత్వం సరైన గౌరవం ఇచ్చిందని, హైదరాబాద్‌లో పీవీ పేరు ఘాట్ నిర్మాణం చేశామని, విగ్రహంకూడా నెలకొల్పామని తెలిపారు. అంతేకాకుండా ఆయన కూతురు వాణీదేవీ కూడా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉన్నారని తెలిపారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వపాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసుకున్నామని, అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగాలంటే రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంథనిలో ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

ఆడబిడ్డ కాన్పు కష్టాలు తీర్చని చరిత్ర కాంగ్రెస్‌దే

ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

గిరిజన గ్రామాల్లోని ఆడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చని చరిత్ర కాంగ్రెస్‌దేనని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ విమర్శించారు.ఒకప్పుడు ఆడబిడ్డ కాన్పుకోసం వాగు వద్దకు వచ్చి ప్రసవిస్తే బిడ్డ పేగును బండరాళ్లతో కొట్టి తెంచిన దురదృష్ట సంఘటనలు ఉన్నాయని, అలాంటి పరిస్థితుల నుంచి ఈనాడు రవాణా సౌకర్యం మెరుగుపర్చి ఆడబిడ్డకు కాన్పు కష్టాలు లేకుండా చేశామన్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా వ్యవస్థను పెంపొందించేలా రోడ్లు, బ్రిడ్జీలను బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పూర్తయ్యాయని, అంతేకాకుండా కాటారం, మహదేవ్‌పూర్ మండల కేంద్రాల్లోని ఆస్పత్రులను బాగు చేసి సకల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. నాలుగేండ్ల కాలంలో అనేక సేవలు, అభివృద్ధి పనులు చేస్తే మాయమాటలతో అన్నం పెట్టేవాన్ని వెళ్లగొట్టించి సున్నం పెట్టిన చరిత్ర శ్రీధర్‌బాబుదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఐదేండ్లలో ఏమీ చేయకుండా హైదరాబాద్‌లోనే ఉంటూ జీతం తీసుకున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పోడు భూములకు పూర్తి హక్కులు పొందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహదేవ్‌పూర్‌లో ఐటీడీఏ ఊసెత్తక పోవడం శోచనీయమన్నారు. ఈ ప్రాంతం, ఈ ప్రాంత ప్రజలపై పట్టింపులేదు కనుకనే అభివృద్ధి, ప్రజల అవసరాల గురించి ఆలోచన చేయడంలేదని అన్నారు. ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్నానని, మహదేవ్‌పూర్‌లో గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరడం జరిగిందని, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయడంలో కవిత సహకారం అందించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వ పథకాలతో అనేక సేవలు అందిస్తానని, ముఖ్యంగా గృహలక్ష్మి పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయించి మూడులక్షలతో పాటు తాను కొంత సాయం చేసి దగ్గరుండి ఇంటి నిర్మాణాలు చేయిస్తానని హామీ ఇచ్చారు. పథకాలు సేవలు ముందుకు సాగాలంటే మీ ఆశీర్వాదం ఉండాలని, ఆదరించి అవకాశం కల్పిస్తే ఐదేండ్లు మీ సేవకుడిగా పని చేస్తానని, అలాగే ఇక్కడి సింగరేణి భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు కూడా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సింగరేణి సీఅండ్ఎండీతో మాట్లాడి ఇప్పించానని సెంటనరీ కాలనీలో 150 గజాలతో ప్లాట్లు నిర్మించామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి ఉపాధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు ఈద శంకర్ రెడ్డి, జడ్పీటీసీ మేదరవేన శారద కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ శ్రీదేవి, మాజీ ఎంపీటీసీ భూక్య ఆశకుమారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైదం స్వప్న సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నా.. ఫండ్స్ కావాలి..

- బూత్ స్థాయి నాయకులతో అభ్యర్థులకు తలనొప్పి
- ఉన్నా.. ఖర్చు అభ్యర్థులతో కేడర్ పాట్లు..
- ఇప్పటికే భారీగా ఎన్నికల వ్యయం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

ఇప్పటికే భారీగా అవుతున్న ఎన్నికల ఖర్చులతో అభ్యర్థులు సతమతమవుతున్నారు. మరోవైపు పార్టీ కింది స్థాయి నాయకులు ప్రచారాలకు ఇంకాస్త నిధులు సమకూర్చాలని కోరుతుండం తలనొప్పిగా మారింది. ఫండ్స్ ఉన్నా డబ్బులు విదిల్చని అభ్యర్థులతో అటు కేడర్‌లోనూ కొందరు నాయకులు అప్పులు చేసి మరీ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇబ్బందులకు గురవతున్న సందర్భాలు ఉంటున్నాయి.

బూత్ స్థాయి నేతలతో ఇబ్బంది..

అభ్యర్థులకు ఎన్నికల ప్రచారంలో గ్రామాల్లో ప్రతి ఒక్కరినీ పేర్లతో పరిచయం చేసే ముఖ్య కార్యకర్తలు ఎంతో ముఖ్యం. ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో అభ్యర్థులకు పెద్దగా ఇబ్బంది లేకపోయినా కార్యకర్తలు, బూత్ స్థాయి నేతలతో ఇబ్బంది వచ్చిపడుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు కింది స్థాయి నేతల్ని మచ్చిక చేసుకుంటున్నారు. వీరిలో ఎక్కువగా చిరు వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే కావడంతో పనులన్నీ మానుకొని ప్రచారానికి వస్తే ఇబ్బంది అవుతుందని తెగేసి చెబుతున్నారు. దీంతో అభ్యర్థులు అప్పటికప్పుడు ఎంతోకొంత ముట్టజెప్పి సర్దుబాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

తలనొప్పిగా బుజ్జగింపుల పర్వం..

కిందిస్థాయి నేతల్ని బుజ్జగించడం అభ్యర్థులకు తలనొప్పిగా మారింది. ఎన్నికలకు ముందు పార్టీ మారిన వారు ఇరకాటంలో పడుతున్నారు. పార్టీ మారగానే అప్పటిదాకా తమ వెన్నంటే ఉన్నవారు ప్రత్యర్థులు అవుతుండగా, ఇన్నాళ్లు ప్రత్యర్థులుగా ఉన్న వారు వెంట ఉంటున్నారు. 'కళ్ల ముందు ఎమ్మెల్యే కుర్చీ'.. కదలాడుతుంటే.. ఇన్నాళ్లు కొనసాగిన వైరాన్ని మర్చిపోవాలంటూ ఆప్యాయంగా మాట్లాడుతూ ఎంతోకొంత ముట్టజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. చోటామోటా నేతలను తమవైపు తిప్పుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేక వాహనాలు.. ఖర్చులకు నగదు ఇస్తూనే.. పూర్తి స్థాయిలో ప్రచారానికి దిగకముందే సొంత నేతల్ని వెంట తిప్పుకోవడానికి రూ.లక్షల్లో వెచ్చించాల్సి వస్తోందని అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ-నిర్మల్

మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అన్నారు. ఆదివారం ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ ఏర్పడిన ఈ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో మతోన్మాదం పెరిగిపోయిందన్నారు. మణిపూర్ రక్తసిక్తమైందన్నారు. ప్రజలు తినే తిండిపై ఆంక్షలు విధించారన్నారు. దేశంలోని వారికి వ్యతిరేకించిన మేధావులను హత్య చేశారన్నారు. హిందువుల మెజారిటీ ఓట్లు సంపాదించుకోవడం కోసం హిందు ఏక్త నినాదాన్ని జపిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రజల మధ్య విభేదాలు తీసుకొస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని లౌకికవాదాన్ని బలపరచాలని, ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు డాకూర్ తిరుపతి, మండల నాయకులు క్లైమెంట్ వెస్లీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బరుకుంటా గంగారాం, చందుల సాయికిరణ్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-తలమడుగు

కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడే గజేందర్‌ను గెలిపించాలని జెడ్పీటీసీ గోక గణేష్ అన్నారు. ఆదివారం డోర్లి గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే, మంచి పథకాలు తెలంగాణ ప్రజలకు అందజేస్తామంటూ ప్రచారం చేస్తూ, ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, మాజీ సింగిల్ విండో చైర్మెన్ ప్రకాష్‌రావు, మాధవ్, ఝరి సర్పంచ్ రఘు, వెంకన్న యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజు, జగదీష్, రాకేశ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్

నవతెలంగాణ-కుభీర్

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని పార్డి(బి) గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. దీంతో పాటు రైతులకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సదుపాయం, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. దీంతో పాటు మరోసారి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు శేర సురేష్, బాబు, లక్ష్మణ్, తుకారాం, నారాయణ, గణేష్, గంగయ్య, స్వామి, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ 8
రాజన్న సిరిసిల్ల - కరీంనగర్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ బూటకపు మాటలతో అధికారంలోకి వచ్చింది

కాంగ్రెస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - చొప్పదండి

రాష్ట్రంలో రెండుసార్లు బూటకపు మాటలతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చొప్పదండి మండలంలోని పెద్ద కుర్మపల్లె, రేవెల్లి, చాకుంట గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించి, ఆయన మాట్లాడుతూ ఒక్కసారి ప్రజలు ఆశీర్వాదాన్ని అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ తోపాటు ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తామన్నారు. రెండుసార్లు ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు అవకాశం కల్పించాలన్నారు. కమీషన్ల అవినీతి పాలన లేకుండా చొప్పదండిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి భారీగా చేరికలు జరిగాయి. చాకుంట ఎంపిటిసి గోపు మంగమ్మ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గుడిపాటి భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ రెడ్డి తో పాటుగా గుమ్లాపూర్ తదితర గ్రామాల నుండి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఎంపీటీసీ కూకట్ల తిరుపతి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల రాజేందర్, కోలాపురి శ్రీకాంత్, కట్టె కోల శ్రీనివాస్, కొత్తూరి మహేష్, కనుమల్ల రాజశేఖర్, నల్లాల అఖిల్, జక్కుల అనిల్ కుమార్, ఆకుల సురేష్, చుప్ప శ్రీనివాస్, కూకట్ల రాకేష్, కూకట్ల బీరయ్య, వెల్మ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం

రాజన్న సేవలో హైకోర్టు జస్టిస్..

రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు..



నవతెలంగాణ - వేములవాడ

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం తెలంగాణ హైకోర్టు జస్టిస్ లక్ష్మీనారాయణ అల్లిశెట్టి కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా స్వామి వారికి కోడె మొక్కులతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా రాజన్న క్షేత్రానికి విచ్చేసిన జస్టిస్ లక్ష్మీనారాయణ కు పుల్ అడిషనల్ చార్జీ సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ పూల మొక్కతో స్వాగతం పలుకగా,పోలీసుల ద్వారా గౌరవ వందనం స్వీకరించారు.అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించగా ఈవో కష్ణ ప్రసాద్ లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి,పట్టణ సీఐ కరుణాకర్.

రాజన్న సేవలో కరీంనగర్ కలెక్టర్



వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామివారిని కరీంనగర్ నూతన కలెక్టర్ పమేలా సత్పతి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజన్న దర్శించుకున్న సినీనటుడు సుమన్



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సినీ నటుడు సుమన్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అర్చకులు ఆశీర్వచన మండపంలో ఆశీర్వదించగా.. అనంతరం ఆలయ పర్యవేక్షకులు అల్లిశంకర్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్స్పెక్టర్ పవన్,కూరగాయల శ్రీనివాస్ లు లడ్డు ప్రసాదం అందజేశారు. ఆయన వెంట గుడిసెల శ్రీనివాస్ గౌడ్ నేరెళ్ల రాజు గౌడ్, తో పాటు తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో సభావేదిక ఏర్పాట్లను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, కరీంనగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సిరిసిల్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గడ్డం నాగరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు దుంద్ర రాజయ్య యాదవ్, ఉపసర్పంచ్లు మడుపు శ్రీనివాసరెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, అడిచర్ల సత్యనారాయణ, మాతంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.

అడ్రస్ లేనోడికి ఓటేస్తే ఆగమైతం

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నాగ శేఖర్

నవతెలంగాణ - గంగాధర :

స్థానికేతరులు, అడ్రస్ లేనోడికి ఓటేస్తే ఆగమైతమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నాగి శేఖర్ అన్నారు. గంగాధర మండలం మధురానగర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నాగి శేఖర్ మాట్లాడారు. హైదరాబాద్ కోంపెల్లిలో స్థిర నివాసం గల స్థానికేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరాల్సి వచ్చిందన్నారు. 22 సంవత్సరాలు కాంగ్రెస్ లో ఉండి పని చేసిన మాదిగ బిడ్డనైన తనను కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులే లేనట్లుగా స్థానికేతరుడైన మేడిపల్లి సత్యంకు టికెట్ ఇవ్వడం వల్లే ప్రజలు ఆదరించడం లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, సర్పంచులు వేముల దామోదర్, మడ్లపల్లి గంగాధర్, ఎంపీటీసీ ద్యావ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్, సుంకె అనిల్, వేముల అంజి, శ్రీనివాసరెడ్డి, మ్యాక వినోద్, వెంకటేశ్వరరావు, గంగాధర్, రమేష్, బందారపు అజయ్ పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివద్ధి చేస్తా : మారుపాటి మణిదీప్

నవతెలంగాణ - సైదాపూర్

హుస్నాబాద్ నియోజకవర్గం స్వాతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మణిదీప్ గుర్తు కెమెరా నన్ను ప్రజలు ఆశీర్వదించి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ నమ్మకాన్ని వామ్మో చేయకుండా ఏడు మండలాలకు మండలానికి ఒక అంబులెన్స్ ప్రజలకు అందుబాటులో వైద్యం విద్య క్రీడా ప్రాణంగానాలకు యువకులకు క్రీడల వైపు ప్రోత్సహిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివద్ధి కోసం శాయశక్తుల కషి చేస్తానాని కెమెరా గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాల పరిరక్షణ అధ్యక్షురాలు అపర్ణ, సుధాకర్, జల్ల శ్రవణ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమ కోసం ప్రత్యేక కృషి

నవతెలంగాణ - రుద్రంగి

వసతి గృహ విద్యార్థుల సంక్షేమ కోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని రుద్రంగి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు చలి తీవ్రత దృష్ట్యా ఆదివారం దుప్పట్లు, చలి క్యాపులు, షూస్, చెప్పులు, స్టడీ మెటీరియల్, స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతి కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం, ఆదివారం చికెన్ బిర్యాని పెట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులు సంక్షేమ వసతిగృహాన్ని సద్వినియోగం చేసుకుని మంచి అవకాశాలను పొందాలన్నారు.



బీఆర్ఎస్‌లో బీడీ టేకేదారుల చేరిక

నవతెలంగాణ - గంగాధర :

చొప్పదండి నియ్మెజక వర్గంలోని ఆరు మండలాల బీడీ టేకేదారులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గంగాధర మండలం బూర్గుపల్లి గ్రామంలో సమావేశమైన ఆరు మండలాలకు బీడీ టేకేదారులు బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ ను కలిసి మద్దతు ప్రకటించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం, సుంకె రవిశంకర్ నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షతో మద్దతు ప్రకటిస్తున్నామని టేకేదారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ బీడీ కార్మికులకు, టేకేదారులకు పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు. స్థానికేతరులను నమ్మి మ్షెసపోవద్దని, స్థానిక బిడ్జనైన నాకు మద్ధతుగా నిలవాలని కోరారు. తెల్ల రేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కేసీఆర్ బీమా పథకం కింద రూ.5 లక్షల బీమా అమలు అవుతదని, ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ జరుగుతదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బీడీ టేకేదారులు, ఆ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షురాలుగా రజిత

నవతెలంగాణ - వీర్నపల్లి

కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా లకావత్ రజితకు నియామక పత్రాన్ని పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు మంజుల, మండల నాయకులు శివ రామ కష్ణ, శ్రీనివాస్, రవీందర్, కాంతయ్య, రాములు పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శిగా భూపతి

వీర్నపల్లి మండలం కేంద్రంలో కేకే మహేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హరి లాల్ నాయక్ సిరిసిల్ల పట్టణ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోతు భూపతికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు మంజుల పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

నవతెలంగాణ - ఇల్లందకుంట:

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 106 వ జయంతి కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ భారతరత్న ఉక్కు మహిళ దీరవనిత గరీబ్ హఠావో నినాదం పేదరికంను తొలగించండి దేశాన్ని రక్షించండి అని భారతదేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఇంద్ర గాంధీ పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ చైర్మన్ మల్లేష్, కిరణ్, లక్ష్మణ్, ఓదెలు, రవి, దేవేందర్, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

